సీజీఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలాచారికి సమస్యను వివరిస్తున్న జెజ్జరి రమేశ్

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

గంగారం, సెప్టెంబర్ 11 : ఏజెన్సీలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీజీఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలాచారి సూచించారు. బుధవారం మండ ల కేంద్రంలోని రైతు వేదిక సెంటర్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతగూడెం మాజీ సర్పంచ్ సూరయ్య మండలంలో త్రీఫేజ్ కరెంట్ పూర్తి స్థాయిలో రాక రైతులు ఇబ్బందిపడుతున్నారని, చింతగూడెం, తిర్మలగండి, తాళ్లగుంపు, జంగాపల్లి గ్రామాల్లో కరెంటు తీగలు వేలాడుతున్నాయని అధికారులకు విన్నవించారు. పలు గ్రామాల ప్రజలు విద్యుత్ సమస్యలపై అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ మెంబర్ రమేశ్, చరణ్‌దాశ్, నరేందర్, ఏఈ సురేశ్ పాల్గొన్నారు.

వరద బాధితులకు చీరెలు పంపిణీ

చీరెలు అందజేస్తున్న ఐఎంఏ సభ్యులు

డోర్నకల్, సెప్టెంబర్ 11 : ముల్కలపల్లి గ్రామంలో 200 వరద బాధిత కుటుంబాల మహిళలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహబూబాబాద్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ బానోత్ నెహ్రూ ఆధ్వర్యంలో బుధవారం చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ మాట్లాడుతూ వరద బాధితులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రూప్లాల్, సురేందర్, సూర్యకుమారి, సౌజన్య, వైదేహి, కిరణ్‌నాయక్, దాతలు సంధ్య, విజయ, శ్రీదేవి, మంజుల పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం : ఎమ్మెల్యే

వరద బాధితులకు ధైర్యం చెపుతున్న ఎమ్మెల్యే మురళీ నాయక్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 11 : వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని మల్యాల శివారు చోక్లాతండాలో ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి మాట్లాడారు. ఇండ్లు కూలిపోయిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించి న్యాయం చేస్తామన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న యూత్ సభ్యులు

పృథ్వీ యూత్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

గూడూరు, సెప్టెంబర్ 11 : మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన పృథ్వీ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిరుపేదలకు సాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఏర్పుగొండ అజయ్ అనే వ్యక్తికి చికిత్స నిమిత్తం రూ.25వేలు, ఇటీవల గ్రామంలో చనిపోయిన పూనె వీరస్వామి కుటుంబానికి రూ.3వేలు, పూనెం లచ్చమ్మ కుటుంబానికి రూ.2వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ముత్యం శ్రీనివాస్, బత్తుల రమేశ, పుల్లూరి రాజు, మేరెడ్డి చంద్రశేఖర్, గోపగాని అశోక్, ఐలి రమేశ్, స్వామి, ప్రవీణ్ పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు..

- బీఆర్ఎస్ అండగా ఉంటుంది
- మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

కురవి, సెప్టెంబర్ 11 : తెలంగాణ ప్రజల వెన్నంటే బీఆర్ఎస్ ఉంటుందని, ప్రజలు, రైతులు అధైర్యపడొద్దని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కురవి మండలం నేరడ గ్రామ శివారు కాకులబోడు తండాలో జంగాలకుంట కట్ట తెగిపోగా బుధవారం ఆయన పరిశీలించారు. రైతులు అధైర్యపడొద్దని, తెగిన కట్ట మరమ్మతుతోపాటు నష్టపోయిన రైతుల వివరాలను కలెక్టర్‌కు ప్రత్యేకంగా విన్నవిస్తానన్నారు. త్వరగా పనులు పూర్తయ్యేలా చూస్తానన్నారు. కురవి పీఏసీఎస్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, రవినాయక్, గుండోజు శ్రీనివాస్, చొక్కయ్య, కిషన్, రవీందర్, సందీప్, లింగన్న, భిక్షపతి, సురేశ్, బద్రు, వీరన్న, సుమన్ పాల్గొన్నారు. కురవి మండలం రాజోలు శివారు హరిదాసుతండాకు చెందిన న్యూడెమోక్రసీ నాయకుడు మాలోత్ ఆలానాయక్ మృతిచెందగా, బుధవారం రెడ్యానాయక్ ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్, రాష్ట్ర నాయకులు హలావత్ లింగన్న, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు రవి నాయక్, మండల అధ్యక్షుడు తోట లాలయ్య పాల్గొన్నారు.

కురవి: కాకులబోడుతండాలో తెగిన జంగాలకుంట కట్టను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం
మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

కేసముద్రం: వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులు, ఇండ్లు కూలిపోయిన బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. వరద బాధితులకు మాజీ మంత్రి హరీశ్‌రావు పంపిన నిత్యావసర వస్తువులను బుధవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. రైతులకు వెంటనే పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కెంచ రాజమణి, అనారోగ్యంతో మృతి చెందిన యాకాంత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు నీలం దుర్గేశ్, మండల అధ్యక్షుడు మహ్మద్ నజీర్ అహ్మద్, నాయకులు సోమన్న, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, రాజు, షేక్ జానీ, ఉమ్లానాయక్, నబీ, సైదులు, వేణు, శ్రీకాంత్, రాము, రఫీ, వెంకన్న, కుమారస్వామి పాల్గొన్నారు.

కేసముద్రం: నిత్యావసర వస్తువులు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

సమీక్ష నిర్వహిస్తున్న డీఈవో రాజేశ్వర్‌రావు

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

బయ్యారం, సెప్టెంబర్ 11 : పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో వీ రాజేశ్వర్‌రావు అన్నారు. బుధవారం ఆయన గంధంపల్లి, బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈసారి పదో తరగతి ఫలితాలు వందశాతం ఉండాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా బోధించాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచి, సకాలంలో సిలబస్ పూర్తిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పూల్‌చంద్, శ్రీరాములు, హెచ్ఎం దేవేంద్రాచారి, ఉపాధ్యాయులు సరోజ, ధనుంజయ్, లక్ష్మీనారాయణ, రామేశ్వరరావు, శ్రీనివాస్, దస్తగిరి, రవీందర్, సుధాకర్, శ్రీనివాస్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఊడిన స్లాబ్ పెచ్చులు
విద్యార్థులకు త్రుటిలో తప్పిన ప్రమాదం

ఊడి పడిన స్లాబ్ పెచ్చులు

బయ్యారం, సెప్టెంబర్ 11 : మండలంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బుధవారం విద్యార్థులకు త్రుటిలో ప్రమాదం తప్పింది. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాలలో శిథిలావస్థకు హాల్‌లోని స్లాబ్ పెచ్చులు ఊడిపడ్డాయి. అప్పటి వరకు హాల్‌లో విద్యార్థులు భోజనాలు చేస్తూ అక్కడే ఉన్నారు. వారు వెళ్లగానే పెచ్చులు ఊడి పడ్డాయి. త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో ఇబ్బంది పడుతున్నామని, విద్యార్థులకు ప్రమాదంపొంచి ఉందని హెచ్ఎం దేవేంద్రాచారి, ఉపాధ్యాయులు రవీందర్ ఇటీవల ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి వినతి పత్రం అందించినా స్పందన లేదని తెలిపారు. శిథిలావస్థకు చేరిన భవనాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయం భయంగా గడుపుతున్నారు.

అలిగేరులో వృద్ధురాలి మృతదేహం

బయ్యారం, సెప్టెంబర్ 11 : మండల కేంద్రం శివారులోని అలిగేరులో బుధవారం వృద్ధురాలి మృతదేహం దొరికింది. స్థానికుల కథనం ప్రకారం.. కొత్తపేట సింగారం-2 కాలనీకి చెందిన జహీదా (65) మూడు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆమె కుటుంబ సభ్యులు వెతుకుతుండగా అలిగేరు వాగులో మృతదేహం కనిపించింది. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

'గృహజ్యోతి'ని వర్తింపజేయాలి

డీఈ విజయ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 11 : మున్సిపాలిటీ పరిధిలోని శివారు కాలనీలకు గృహజ్యోతి పథకాన్ని వర్తింపజేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కోండ్ర ఎల్లయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని విద్యుత్ శాఖ డీఈ విజయ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో పదేళ్లుగా నివాసముంటున్న తమ కాలనీలకు విద్యుత్ సదుపాయం లేదని, మీటర్లు మంజూరు చేసి ఉచిత విద్యుత్ అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల పీరయ్య, రాధ, సుధా, గుట్టయ్య, భిక్షపతి, శ్రీనువాస్ పాల్గొన్నారు.

'వరద భాదితులను ఆదుకోవడంలో కేంద్రం విఫలం'

గార్ల, సెప్టెంబర్ 11 : వరద బాధితులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ధ్వజమెత్తారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇండ్లు, ఆస్తులు కోల్పోయి ఎందరో రోడ్డున పడ్డా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వరదను జాతీయ విపత్తుగా గుర్తించి రూ.5 వేల కోట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు సీఐటీయూ తరపున వ యనాడ్‌కు రూ.7లక్షలు, ఖమ్మం జిల్లాకు రూ.లక్ష, త్రిపుర, విజయవాడ బాధితులకు రూ.50వేల చొప్పున అందజేశామన్నారు. జిల్లాకు రూ.50వేల చెక్కును అందజేశారు. ఆకుల రాజు అధ్యక్షతన జరిగి ఈ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకుడు సాదుల శ్రీనివాస్, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు రమ, మాధవి, జిల్లా అధ్యక్షులు కుంట ఉపేందర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'అమరుల ఆశయ సాధన కోసం పోరాటం'

తొర్రూరు, సెప్టెంబర్ 11: రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి తెలిపారు. బుధవారం మొదటి రోజు మండలంలోని అమ్మాపురం గ్రామంలో తమ్మెర వెంకటరామనర్సయ్య స్తూపానికి, తెలంగాణ అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హరిపిరాలలో వల్లపు కొమురెల్లి, వెంకటాపురంలో మొగుళ్ల మల్లయ్య, తొర్రూరులో మన్నూరు వెంకటయ్య స్తూపాల వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఓమా భిక్షపతి, మండల కార్యదర్శి, మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు లక్ష్మణ్, డీహెచ్‌పీఎస్ నాయకులు గూడెల్లి ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి యాదగిరి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు ముఖ్యం

పెద్దవంగర, సెప్టెంబర్11 : అధిక వర్షాల నేపథ్యంలో రైతులు పంటల్లో సస్య రక్షణ చర్యలు ఎంతో ముఖ్యమని ఏవో స్వామి సూచించారు. బుధవారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో మిర్చి పంటను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఏఈవోలు యశస్విని, రాజు, విశ్వశాంతి, రైతులు పాల్గొన్నారు.

నిత్య సాధనతో క్రీడల్లో రాణించాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 11 : నిత్యం సాధన చేసి క్రీడల్లో రాణించాలని నలంద విద్యా సంస్థల అధినేత డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం జిల్లాస్థాయి బేస్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. కృషి, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. ఈ నెల 14, 15 నిర్మల్‌లో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ బేస్‌బాల్ పోటీలకు జిల్లా నుంచి బాలబాలికల జట్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి ప్రభాకర్, సంజీవరావు, సమ్మెట ప్రేమ్‌కుమార్, పద్మావతి, శంకర్, సురేశ్ పాల్గొన్నారు.

టీపీయూఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా సంతోష్

కేసముద్రం, సెప్టెంబర్ 11 : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఓమ సంతోష్‌ను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, గోపికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సంతోష్ తెలిపారు.

'కమ్యూనిస్టు భావజాలాన్ని అంతం చేసే కుట్ర'

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 11 : పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కమ్యూనిస్టు భావజాలాన్ని అంతం చేసే కుట్రలు చేస్తున్నదని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొంతమంది మతోన్మాద శక్తులు హిందూ, ముస్లిం మతాల మధ్య కొట్లాటగా చరిత్రను వక్రీకరించడం సరికాదన్నారు. ఇది దొరల పీడను అంతం చేసిన గొప్ప పోరాటమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవి, వీరన్న, సూర్యం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోస్టర్ ప్రకారం ఉద్యోగోన్నతులు కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 11 : విద్యుత్ శాఖలో రోస్టర్ ప్రకారం పదోన్నతులు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జేఏసీ జిల్లా కన్వీనర్ విజయభాస్కర్ అన్నారు. బుధవారం పట్టణంలోని విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల పదోన్నతుల విషయంలో అవకతవకలు జరిగాయని, వెంటనే రోస్టర్ ప్రకారం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భోజ్యానాయక్, సాగర్, అనిల్, శ్రీనివాస్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తరుణ్ కుటుంబానికి సాయం

కురవి, సెప్టెంబర్ 11 : ఇటీవల తండ్రి, నానమ్మను కోల్పోయి గుప్పెడు దుఃఖంలో ఉన్న గుడిమల్ల తరుణ్ కుటుంబానికి కురవి చెందిన కొండ ఉపేందర్ బుధవారం 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. తరుణ్ తండ్రి భద్రయ్య, నానమ్మ మల్లమ్మ చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కోకన్వీనర్ బేతమల్ల సహదేవ్, మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ ప్రమోద్, మండల ఉపాధ్యక్షుడు గండమాల రోశయ్య పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులకు ప్రతిపాదన

కురవి, సెప్టెంబర్11 : మండల కేంద్రంలోని పెద్దచెరువు కట్ట ఎక్కేందుకు నిర్మించిన కట్టరోడ్డుకు గండి పడగా, బుధవారం పంచాయతీరాజ్ శాఖ డీఈ జుంకీలాల్ తాత్కాలిక మరమ్మతుకు ప్రతిపాదన తయారు చేశారు. తక్షణమే గండిని పూడ్చి వినాయక, బతుకమ్మల నిమజ్జనం కోసం మరమ్మతు చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆవిరె మోహన్ రావు, బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేశ్, తుకారాం నాయక్, లక్ష్మణ్‌నాయక్, కామిండ్లవీరన్న, బాలాజీనాయక్ పాల్గొన్నారు.

ఉద్యమకారులను ఆదుకోవాలి

కేసముద్రం, సెప్టెంబర్ 11: తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమకారుడు చాగంటి కిషన్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో అమరులైన ఉద్యమకారుల ఆత్మ శాంతించాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.. ఉద్యమకారుల కుటుంబాలకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ దస్రూనాయక్, బాలమోహన్, వేం నర్సింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, వర్రె యాకయ్య, దండు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

డోర్నకల్, సెప్టెంబర్ 11 : డోర్నకల్‌లోని బతుకమ్మ చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను బుధవారం అధికారులు పరిశీలించారు. ఉత్సవ కమిటీల నిర్వాహకులు నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్, వీరన్న, మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి, సీఐ భూక్యా రాజేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటిలింగం, కౌన్సిలర్ శరత్ బాబు, నాయకులు శ్రీనివాస్, హనుమ, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ హమ్మద్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

డోర్నకల్, సెప్టెంబరు 11: బంజర గ్రామ పంచాయతీ, కౌసల తండాలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో బుధవారం సీసీ రోడ్లు, డ్రైనేజీ ల పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు అన్వర్, లోకేశ్ పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న భక్తులు

మట్టి గణపతికి గరిక పూజ

కురవి, సెప్టెంబర్ 11 : మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో వాయిస్ ఆఫ్ బస్టాండ్ బలగం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి మండపం వద్ద బుధవారం దుర్వా యుగ్మ (గరిక) పూజ పండితులు సాంబయ్య ఆధ్వర్యంలో శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. మహిళలు గరికను మాలలుగా కట్టి ప్రత్యేక పూజలు చేశారు.

ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

నెల్లికుదురు, సెప్టెంబర్ 11: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న వృక్షశాస్త్ర అధ్యాపకుడు మర్స కట్ల అనిల్ తాను సొంతంగా తయారు చేసిన రూ.7వేల విలువైన వృక్షశాస్త్ర సబ్జెక్ట్ మెటీరియల్‌ను బుధవారం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అధ్యాపకులు శ్రీనివాస్, కవిరాజు, ప్రకాశ్‌బాబు, సుధాకర్, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, సతీశ్, మహేందర్, యాకన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నర్సింహులపేట, సెప్టెంబర్ 11: మండలంలోని బాసుతండా మాజీ సర్పంచ్ జాటోత్ సురేశ్ నానమ్మ జాటోత్ కనకమ్మ (90) మృతి చెందారు. ఆమె మృతదేహానికి బుధవారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ జయపురం గ్రామ అధ్యక్షుడు నరసింహారెడ్డి భార్య వినోద కాలు విరగగా పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు యాకన్న, వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, లింగారెడ్డి, భిక్షం ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

★Hyd. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు ఫర్ సేల్... మీ పిల్లల బంగారు భవిష్యత్తు... శ్రీశైలం హైవే. Cont: 8008091512.
NT-332647

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

కుక్క పంచాయితీ

- పోలీస్ స్టేషన్‌కు చేరిన గొడవ
- రాజీకి రాకపోతే కుక్కకు డీఎన్ఏ పరీక్షలు చేయిస్తామన్న పోలీసులు

కుక్కకు పంచనామ నిర్వహిస్తున్న పశు వైద్యాధికారి

నెల్లికుదురు, సెప్టెంబర్ 11 : కుక్క కోసం ఇద్దరి మధ్య జరిగిన పంచాయితీ చివరికి పోలీస్‌స్టేషన్‌కు చేరింది. ఈ ఘటన మండలంలో బుధవారం జరిగింది. మండలంలోని మధనతుర్తి గ్రామానికి చెందిన పయ్యావుల కుమార్ అనే వ్యక్తి కుక్కను పెంచుకుంటున్నాడు. దానికి పిల్లలు కూడా ఉన్నాయి. అది ఆరు నెలల క్రితం తప్పిపోయింది. ఈ క్రమంలో నెల్లికుదురులోని ఎల్లగౌడ్ మైదానంలోని ఓ ఇంట్లో నివాసముంటున్న జెక్కుల ఉదయ్‌కుమార్ అనే వ్యక్తి నేరడ నుంచి ఓ కుక్కను తెచ్చుకొని పెంచుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో మధనతుర్తి చెందిన వ్యక్తి నెల్లికుదురులో ఉదయ్‌కుమార్ వద్ద ఉన్న కుక్కను చూసి అతి తనదేనంటూ తీసుకెళ్లడానికి ప్రయత్నించారు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఆ గొడవ కాస్తా పోలీస్‌స్టేషన్‌కు చేరింది. ఎస్సై రమేశ్‌బాబు పంచాయితీని పెండింగ్‌లో పెట్టి, కుక్కను మహబూబాబాద్ మండలం శనిగపురంలోని డాగ్ సెంటర్‌కు పంపించారు. ఇద్దనూ రాజీకి రాని పక్షంలో డీఎన్ఏ పరీక్ష నిర్వహించి పంచాయితీ తేల్చనున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

బయ్యారం, సెప్టెంబర్ 11 : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరూనాయక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. జీవో నంబర్ 317 ద్వారా అన్యాయం జరిగిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. టీఎస్‌టీఎఫ్ గౌరవ అధ్యక్షుడు మాలోత్ శివనాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, జిల్లా అధ్యక్షుడు భద్రూనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, మండల అధ్యక్షుడు భావసింగ్, ప్రధాన కార్యదర్శి శ్రీను, జిల్లా నాయకులు బిచ్చ, బాలాజీ, భాస్కర్, మోహన్, మురళి పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్

తొర్రూరు, సెప్టెంబర్ 11: ఎస్టీయూ తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శిగా గుంటుక శ్రీనివాస్‌ను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. మంగళవారం హరిపిరాల హైస్కూల్‌లో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా మండల ప్రధాన కార్యదర్శి పదవి ఖాళీ అయినట్లు తెలిపారు. ఆ పదవిలో మండలంలోని హరిపిరాల ఎంపీపీఎస్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్‌ను నియమించినట్లు సుధాకరాచారి తెలిపారు.

నిత్యవసర సరుకులు అందిస్తున్న రమేశ్

పేదలకు నిత్యావసరాల పంపిణీ

నర్సింహులపేట, సెప్టెంబర్ 11: వరద బాధితులకు బుధవారం మండల కేంద్రంలో వర్ష బేకరీ య